యాసంగిలో 11,964 ఎకరాల్లో వరి సాగు

మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: మండలంలో యాసంగిలో వరి ఎన్ని ఎకరాల్లో సాగవుతోంది

ఏవో: రామగిరి మండలంలో యాసంగిలో వరి సాగు 11,964 ఎకరాల్లో సాగు అవుతోంది.

ఆంధ్రజ్యోతి: వరిలో ప్రస్తుతం ఏఏ తెగుళ్లు, పురుగులు ఆశించే అవకాశం ఉంది?

ఏవో: వరిలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు మరియు సూక్ష్మదాతు మూలక లోపాలు వచ్చే అవకాశం ఉంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు, క్లోరంత్రీ నిలిప్రోలు పిచికారి చేయాలి.

ఆంధ్రజ్యోతి: యాసాంగిలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా?

ఏవో: మండలంలో 620 టన్నుల యూరియా, 480 టన్నుల కాంప్లెక్స్, 150 టన్నుల పొటాషియం అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో రైతు భరోసా ఎప్పుడు ప్రారంభమవుతుంది?

ఏవో: ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జనవరి 26 నుంచి రైతు భరోసా ప్రారంభం అవుతుంది. సాగుకు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా వర్తిస్తుంది.

మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీములతో మోసపోవద్దు

కోల్‌సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీములు, క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్ తదితర స్కీములపై అప్రమత్తతో ఉండాలని, మోసపోవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ప్రజల సొమ్మును దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజుకో రకమైన ఎత్తుగడలతో మోసగిస్తున్నారని, ప్రజల బలహీనతలనే పెట్టుబడులుగా వాడుకుంటు న్నారన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీములలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయంటూ ప్రజలను నమ్మించి దోచుకుంటున్నారన్నారు. సొంత ఇంటి కలలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామంటూ వాగ్దానాలతో సైబర్ నేరగాళ్లు అమాయకులను మల్టీలెవల్ మార్కెటింగ్‌లోకి లాగుతున్నారన్నారు. మొదట కొన్ని డబ్బులకు ప్రాథమిక సభ్యత్వం ఇచ్చి మరికొంత మందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశ పెట్టి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారన్నారు. ఇలాంటి స్కీములపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వాట్సాప్, టెలీగ్రాం, ఇన్‌స్టాగామ్ లాంటి సోషల్ మీడియాల్లో వచ్చే అనుమానిత లింకులు, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దని, ఇన్‌స్టాల్ చేయవద్దన్నారు. ఎవరైన మోస పోతే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

బడి బాట పట్టిన వలస కూలీల పిల్లలు

ధర్మారం జనవరి 22 (ఆంధ్రజ్యోతి) మండలంలోని పత్తిపాక ఇటుక బట్టీల్లో పని చేస్తున్న వలస కూలీల పిల్లలను ప్రాథమిక పాఠశాల ప్రధ్యానోపాధ్యాయులు నూతి మల్లయ్య బడిలో చేర్పించారు. బుధవారం నూతి మల్లయ్య ఉపాధ్యాయుడు సునీల్ సీఆర్పీ ప్రేమ్‌సాగర్‌తో కలిసి ఇటుక బట్టీలో పనిచేస్తున్న వలస కూలీల కుటుంబాలను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లి దండ్రులతో మాట్లాడి వారిని బడిలో చేర్పించారు. బడిలో చేరిన పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, బ్యాగులు కొలుముల పౌండేషన్ తరుపున ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు అందజేశారు.



పాతవి పెంచరు కొత్తవి ఇవ్వరు

- చేయూత కోసం 56,531 దరఖాస్తులు
- అధికారంలోకి వచ్చి ఏడాదైనా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్తగా పింఛన్ మంజూరు చేస్తామని, ఉన్న పింఛన్లను రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాది అయినా నెరవేరక పోవడంతో లబ్ధిదారులు, అర్హులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ వార్డుసభల్లో వృద్ధాప్య, వితంతు, చేనేత, గీత, దివ్యాంగులు తదితర పింఛన్ల కోసం జిల్లా వ్యాప్తంగా 56,531 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయలేదు. అలాగే ఎన్నికల సందర్భంగా దివ్యాంగులకు 6,000 రూపాయలు, ఇతరులకు 4,000 రూపాయలు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ ఏడాది గడిచినా ఇప్పటి వరకు ఏ ఒక్కరికి పింఛన్ పెంచకపోవడం గమనార్హం.

జిల్లాలో ప్రస్తుతం ఆసరా పింఛన్ల పథకం కింద 95, 127 మందికి పింఛలు ఇస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరగా 2022 సంవత్సరంలో కొత్తగా పింఛన్‌లు ఇచ్చారు. ఇప్పటి వరకు ఏఒక్కరికి కూడా కొత్త పింఛను మం జూరు చేయలేదు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వృద్ధాప్య పింఛన్లకు అర్హత వయసును 65 నుంచి 57 సంవత్సరాలకు పెంచింది. దీంతో అనేకమంది దర ఖాస్తులు చేసుకోగా కొంతమందికి మాత్రమే పింఛన్లు మంజూరు అయ్యాయి.

అప్పటి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం లేదని చాలా మంది అసంతృప్తి తో ఉన్న విషయాన్ని గమ నించిన కాంగ్రెస్ పార్టీ ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీ పథ కాల్లో భాగంగా చేయూత కింద ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లను రెట్టింపు చేస్తామని, అర్హులైన కొత్త వారికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు గత ఏడాది నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల ద్వారా దర ఖాస్తులను స్వీకరించింది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం కొత్త వారికి పింఛన్లు మంజూరు చేయక పోగా, ఉన్న పింఛ న్లను పెంచక పోవడంతో ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటి వరకు పింఛన్లు పొందుతున్న వారు	
వృద్ధులు	41,055
వితంతువులు	32,955
దివ్యాంగులు	13,122
చేనేత కార్మికులు	807
గీత కార్మికులు	2,200
ఒంటరి మహిళలు	2,616
బీడీ కార్మికులు	700
బోదకాలు బాధితులు	341
డయాలసిస్ బాధితులు	85
ఇతరులు	1,246
మొత్తం	95,127

కొత్త పింఛన్ల మంజూరు ఎప్పుడు?

మూడేళ్ల నుంచి భర్తలు కోల్పోయిన మహిళలు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ కోసం ఎదురు చూస్తున్నారు. దివ్యాంగులు సైతం ప్రభుత్వం నుంచి పింఛన్ అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేవలం వృద్ధాప్య పింఛన్లకు సంబంధించి భర్తకు పింఛన్ ఉండి ఆయన మరణిస్తే ఆవెంటనే ఆయన భార్యకు, భార్యకు పింఛను ఉండి ఆమె మరణిస్తే భర్తకు పింఛను మంజూరు చేస్తున్నారు. కానీ కొత్తగా ఎవరు దరఖాస్తు చేసుకున్నా కూడా పింఛన్లు మంజూరు చేయక పోవడంతో అనేక కుటుంబాలు పింఛన్లు ఎప్పుడు మంజూరు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు.

మిగతా 6వ పేజీలో

మొబైల్ పోగొట్టుకున్న వారు 'సీఈఐఆర్'ను వినియోగించుకోవాలి

కోల్‌సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మొబైల్ ఫోన్లు చోరీకి గురైనా, పోగొట్టు కున్నా సీఈఐఆర్ అప్లికేషన్‌ను వినియోగించుకొని ఫిర్యాదు చేయాలని, దీంతో ఫోన్ల రికవరీ సాధ్యమవుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషన రేట్‌లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ అయిన 200 ఫోన్లను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషరేట్‌లో సీసీఎస్ తో పాటు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే సీఈఐఆర్ పోర్టల్‌పై ప్రజల్లో అవగాహన పెరికమిషనరేట్‌లో ఇప్పటి వరకు సీఈఐఆర్ పోస్టర్‌లో 5280 ఫిర్యాదులు రాగా 1538 ఫోన్లను స్వాధీనం చేసుకుని యజమానులకు అందించామన్నారు. కొంత కాలంగా సీసీఎస్, ఐటీ సెల్ సిబ్బంది శ్రమించి 200ఫోన్లు రికవరీ చేశారన్నారు. సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్ నేతృత్వంలో స్వాధీనం చేసుకున్న ఫోన్లను సీపీ ఆధ్వర్యంలో బుధవారం మేళా నిర్వహించి బాధితులకు అప్పగించారు. రూ.25.68లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్ప గించారు. ఈ రికవరీలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐలు మధుసూదన్‌రావు, నరేష్, జీవన్, చంద్రశేఖర్, శివ కేశ వులు, ఎన్ శ్రీధర్, డీ భూమన్న, సామ్యుయల్ పాల్, హెడ్ కానిస్టేబుళ్లు సుధాకర్, దేవేందర్, ప్రేమ్‌సింగ్‌లను సీపీ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



బాధితురాలికి సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న సీపీ శ్రీనివాస్

26 నుంచి వాజ్‌పేయి శతజయంతి వేడుకలు

మంథని, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో ఆవిష్కరించినట్లు తెలిపారు. శత జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచన, ఉపాన్యాసం, చిత్రలేఖనం పోటీల తోపాటు రక్తదాన శిబిరాలు, చెట్లు నాటే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేత కొండపాక సత్యప్రకాష్, రామడుగు మారుతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లిటౌన్/పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/సుల్తానాబాద్/ఎలిగేడు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పెద్దపల్లి పట్టణం 10, 22, 34 వార్డుల్లో, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాల పదమూడో వార్డు సభలో, పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం, జూలపల్లి మండలం వడుకాపూర్, ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామాల్లో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు.

జనవరి 26 నుంచి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామ న్నారు. బీఆర్ఎస్ పది సంవత్స రాల పాలనలో ఎవరికి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. చివరి ఆయకట్టు ప్రాంతాలకు సాగు నీరు అందించేందకు కృషి చేస్తున్నా మన్నారు. జూ లపల్లి మండలం వడుకాపూర్ గ్రామ పరిధిలోని హుసేమినియా వాగుపై త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. ఉగాది పండుగ నుంచి రేషన్ కార్డులపై ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.

ఆయా కార్యక్రమాల్లో పెద్దపల్లి మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్లు నర్సింహారెడ్డి, చదువు రామచంద్రారెడ్డి, పుల్లూరి వేణుగోపాల్‌రావు, కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యాగౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, కేడీసీసీబీ డైరక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు, ఎలిగేడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఆయా గ్రామాల ప్రత్యేకఅధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సుల్తానాబాద్ మండలం పూసాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఉత్తీర్ణులైన స్కౌట్స్, గైడ్స్‌కు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లతో స్కౌట్స్, గైడ్స్

కోల్‌సిటీటౌన్/పెద్దపల్లి కల్చరల్ జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో పాల్గొని ఉత్తీర్ణులైన 65 మంది స్కౌట్స్, గైడ్స్‌కు జిల్లా విద్యాధికారి మాధవి చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో సర్టిఫికెట్లు ప్రదానోత్సవ కార్య క్రమం నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాజ్యపు రస్కార్ టెస్టింగ్ క్యాంప్‌లో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను ఈ సందర్భంగా డీఈవో అభినందిం చారు. కార్యక్రమంలో శ్రీరామ విద్యానికేతన్, విశ్వ భారతి హైస్కూల్, జడ్పీహెచ్ఎస్ (గోదావరిఖని), గాయత్రి హైస్కూల్ (పెద్దపల్లి), కస్తూర్బా స్కూల్ (ముత్తారం), రామగిరి, సుల్తానాబాద్, పాలకుర్తి నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి సూ ర్యదేవ జ్యోతి, జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ కమిషనర్స్ జె రవీందర్, ఎల్‌వీ లక్ష్మి, అల్లంకి శ్రీనివాస్, పాఠశాలల స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్ పాల్గొన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిమ్స్ ప్రిన్సిపాల్ హిమబిందు

కళ్యా ణ్ నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభు త్వ జనరల్ ఆసుపత్రి లో విధులు నిర్వహించే వైద్యులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఖచ్చితంగా విధుల్లో ఉండాలని సింగరేణి ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) ప్రిన్సిపాల్ హిమబిందు ఆదేశాలు జారీ చేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ మధ్యకాలంలో కొంతమంది హెచ్‌వోడీలు విధులకు హాజరు కావడం లేదన్నారు. ఇక నుంచి ఖచ్చితంగా విధుల్లో ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని వైద్యసేవలను అందు బాటులోకి తీసుకువచ్చి రోగులకు వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు రాజు, ఓబులేషు, ప్రదీప్ చంద్ర, శ్రీదేవి పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్సారెస్పీ డీ 83, డీ 86 కాలువల సాగునీటి విడుదలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో డీ83, డీ86 కాలువల వివరాలను అధికారులు మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల ఉన్నందున, చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సాగునీటి విడుదల అంశంలో ఎక్కడా ఎటువంటి లోపం రాకుండా అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. సాగునీరు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్, సుల్తానాబాద్ ఈఈ (ఇరిగేషన్) ప్రసాద్, మంథని ఈఈ బల్‌రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గైనకాలజిస్ట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజిస్ట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య విధాన పరిషత్‌లో గల మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టును కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వైద్యులు వారి దరఖాస్తులను బయోడేటాతో పాటు జిల్లా ఆసుపత్రి నందు అందించాలన్నారు. మిగతా వివరాలకు 8499061999 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభం

కోల్‌సిటీటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రామగుండం తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపల్ గుల్బామ్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6, 7, 8 తరగ తుల్లో సీట్లకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని, 5వ తరగతిలో 80 సీట్లతో పాటు 6,7, 8 త రగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్‌లాగ్ మైనార్టీ కేటగిరి సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదవ తరగతిలో ప్రవే శానికి అర్హులని తెలిపారు. ఐదో తరగతిలో మొత్తం సీట్లకు గాను 60 సీట్లు మైనార్టీ విద్యార్థులకు, 10 సీట్లు బీసీ‌లకు 4 సీట్లు ఎస్సీలకు, 4 సీట్లు ఎస్టీలకు, ఓసీలకు రెండు సీట్లు చొప్పున కేటాయించామన్నారు. మైనార్టీ విద్యార్థుల్లో ముందు వచ్చిన వారికి సీట్లు కేటా యించే విధానం అమలు చేస్తామన్నాని తెలిపారు. నాన్ మైనార్టీ సీట్లకు వచ్చిన దరఖాస్తుల్లో లక్కీడీప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే పాఠశాలకు వచ్చినా ఉచితంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసే సదుపాయం కల్పించామని మరిన్ని వివరాలకు 7331270845 సంప్రదించాలని శ్రీధర్ పేర్కొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దపల్లిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. తన స్వగ్రామం బందంపల్లిలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యా యుల సమస్యల్ని పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. ఆయా జిల్లాల్లోని ఉపాధ్యాయులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. సమావేశంలో మల్క రాజేశం, శిలారపు పర్వతాలు, కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్, రాజం మహంత కృష్ణ, సత్యనారాయణ, శంకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఇల్లంతకుంట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఇల్లంతకుంట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టరావుపల్లె గ్రామానికి చెందిన గూడ సురేష్, మమతలు బుధవారం ద్విచక్రవాహనంపై ఇల్లంతకుంట నుంచి స్వగ్రామానికి వెళుతుండగా, వెల్జీపూర్ గ్రామానికి చెందిన అట్ల నాగభూషణం ద్విచక్ర వాహనంపై ఇల్లంతకుంటకు వస్తున్నారు. రెండు వాహనాలు ఎదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో నాగభూషణం, మమతలు గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

యువకుడి అదృశ్యం.. కేసు నమోదు

ఫైటింక్లయిన్‌కాలనీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రామగిరి మండల పరిధిలోని సుందిల్ల గ్రామం గడ్డంపల్లికి చెందిన రామగుండం సాయికిరణ్(20) అనే యువకుడి అదృశ్యంపై గోదావరిఖని టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సాయికిరణ్ గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. తక్కువ వేతనం వస్తుందని, వేరే పని చూసుకుంటానని తండ్రి వెంకటేశంకు చెప్పిన సాయికిరణ్ వారం రోజులుగా ఆసుపత్రి విధులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. మంగళవారం ఉదయం ఏదైనా పని చూసుకుంటానని ఇంట్లో చెప్పి వెళ్లిన సాయికిరణ్ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం గాలించారు. ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో సాయికిరణ్ తండ్రి వెంకటేశం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు గోదావరిఖని టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


ఎల్లయ్య (ఫైల్)

మానకొండూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఊరడి ఎల్లయ్య (45) అనే వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నెల 17న మోటార్ సైకిల్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఎల్లయ్యతో పాటు రవికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఎల్లయ్య మృతి మృతి చెందాడు. ఊరడి ఎల్లయ్య మృతి చెందడంతో బుధవారం గ్రామస్థులు కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారి రాఘవాపూర్ వద్ద నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్థులు భైఠాయించి ధర్నా చేశారు. సమాచారం తెలుసుకున్న సీఐ లక్ష్మీనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన శాంతింపచేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి


జలపతిరెడ్డి (ఫైల్)

గన్నేరువరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన గన్నేరువరం మండల కేంద్రం శివారులో బుధవారం రాత్రి జరిగింది. గన్నేరువరం గ్రామ పరిధిలోని మారెల్లకుంటకు చెందిన ఏలేటి జలపతి రెడ్డి(65) బుధవారం రాత్రి మండల కేంద్రం శివారులోని ఖాసింపేట కట్టె మిషన్ చౌరస్తా వద్ద నుండి తన ఇంటికి కాలినడకన నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో జలపతి రెడ్డికి తలకు ముఖానికి తీవ్రగాయాలై ముక్కు నుండి తీవ్ర రక్తస్రావమై రోడ్డుపై పడి ఉన్నాడు. అటుగా వెళుతున్న కొందరు అంబులెన్స్‌కు సమాచారం అందించి కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు బిడ్డలు, ఇద్దరు కుమారులు కాగా వీరందరూ బొంబాయిలో నివాసం ఉంటున్నారు. మృతుడు ఒక్కడే తనకు ఉన్న ఎకరం భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కట్టెకోత మిషన్ వద్ద ఓ రేకులషెడ్డులో నివాసం ఉంటున్నాడు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

తిమ్మాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మినీగూడ్స్ వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఎల్‌ఎండీ ఎస్‌ఐ వివేక్ తెలిపిన వివరాల ప్రకారం..మహాత్మానగర్ గ్రామంలో సమద్ అనే వ్యక్తికి చెందిన హోటల్‌లో రమ్య(60) అనే మతిస్థిమితం లేని మహిళ గత 15 సంవత్సరాలుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. బుధవారం మధ్యాహ్నం సమయంలో హోటల్‌లో పార్శిల్ తీసుకొని తినేందుకు రోడ్డు దాటుతున్న ఆమెను హైదరాబాద్ నుంచి కరీంరనగర్ వైపు వెళ్తున్న మినీ గూడ్స్ వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు విచారించగా ఆమె వివరాలేవీ తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివేక్ తెలిపారు.

కారు, అంబులెన్స్‌ను ఢీకొన్న లారీ

మల్యాల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కరీంనగర్-జగిత్యాల మార్గంలోని రాజారం సమీపంలో కారు, అంబులెన్స్‌ను ఓ లారీ ఢీకొట్టింది. జగిత్యాల వైపు నుంచి వస్తున్న లారీ కారును ఓవర్‌టేక్ చేస్తూ కారుతో పాటు ఎదురుగా వస్తున్న ప్రైవేట్ అంబులెన్స్‌ను ఢీకొంది. కారు, అంబులెన్స్ వాహనాలు కొంతమేర దెబ్బతినగా, రహదారిపై వాహనాలు నిలిచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

కుటుంబాలకు తాతయ్యలు మార్గదర్శకులు


తాతయ్యలను సన్మానిస్తున్న మనుమలు

జగిత్యాల అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తాతయ్యలు కుటుంబాలకు, సమాజానికి మార్గదర్శకులని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం తాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు తాతయ్యలను మనుమలు సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మనుమలు, మనుమరాళ్లకు, వారి లక్ష్య సాధనలో తల్లిదండ్రులకు సలహాలు ఇవ్వడంలో తాతలు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి వెల్ముల ప్రకాష్ రావు, బీసీ హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, పూసల అశోక్ రావు, సత్యనారాయణ, దిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో ఐపీఎస్ అధికారి


పోలీస్ అధికారిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

మల్యాల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నార్త్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రశ్మి పెరుమళ్ బుధవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానా చార్యులు కపీందర్, ఉపప్రధానర్చకులు చిరంజీవి, పర్యవేక్షకులు హరిహరనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎస్సై నరేశ్ కుమార్ తదితరులు ఉన్నారు

ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయికి ఎన్నిక

కాల్వశ్రీరాంపూర్, జనవరి 22,(ఆంధ్రజ్యోతి): ఆంగ్లఫోరం ఆధ్వర్యంలో 21న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలలో మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ బాలికలు అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.అక్షయ, వి.సాయిశివాని, విద్యార్థినిలు ఎంపిక కాగా ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఉన్నారు.

ఆందోళన బాటలో ఆర్టిజన్స్


పెద్దపల్లిలో దీక్ష చేస్తున్న ఆర్టిజన్లు

- వెట్టిచాకిరీ ఉద్యోగాలు మాకొద్దంటూ నిరసన
- రెగ్యులర్ చేయాలని డిమాండ్

పెద్దపల్లిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వెట్టిచాకిరి ఉద్యోగాలు మాకొద్దని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవలేని పరిస్థితి నెలకొందని, సమానపనికి సమానవేతనం రావడం లేదని ఆర్టిజన్ ఉద్యోగులు నిరసన బాటపట్టారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని రిలే దీక్షలకు దిగారు. జిల్లాలో 75 సబ్‌స్టేషన్లలో 300 మందిపైగా ఆర్టిజన్లు ఎన్పీడీసీ ఎల్, ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల్లో సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా, వాచ్‌మెన్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. విద్యార్హతను బట్టి ఐటీఐ చేస్తే జేఎల్‌ఎమ్‌గా, డిప్లొమా అయితే సబ్‌ఇంజనీర్‌గా, పదోతరగతి విద్యార్హతతో వాచ్‌మెన్లుగా, డిగ్రీ చదివిన వారు కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి ఆర్టిజెన్లుగా గుర్తించి స్టాండింగ్ ఆర్డర్స్ విడుదల చేసింది. దీంతో ప్రభుత్వం నుంచి అందాల్సిన బెనిఫిట్స్ అందడం లేదు. సమానపనికి సమాన వేతనంలేక వెట్టిచాకిరి చేయిస్తున్నారు. ఉద్యోగి చనిపోతే వారసులకు విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండగా గ్రేడ్-4 ఉద్యోగాలు (వాచ్‌మెన్లు, స్వీపర్లు) ఇస్తున్నారు. కనీసం సెలవులు కూడా ఇవ్వడంలేదు, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్‌కు కూడా నోచుకోవడం లేదు.

● ఒకే సంస్థలో రెండు సర్వీస్ రూల్స్..

ఒక్కో సబ్‌స్టేషన్లో నలుగురు సబ్‌స్టేషన్ ఆపరేటర్లు, ముగ్గురు వాచ్‌మెన్‌లు పని చేయాల్సి ఉంటుంది. ఇద్దరు లేదా ముగ్గురు ఆపరేటర్లు, ఒక్క వాచ్‌మెన్‌తో సబ్‌స్టేషన్లు నడిపిస్తున్నారు. దీంతో సెలవులు ఇవ్వకపోవడంతో ఉన్న ఉద్యోగులు విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనారోగ్యం బారినపడి రాకపోతే ఉన్న ఉద్యోగులు సర్దుకుపోవాల్సిందే. కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినా కొత్తగా ఉద్యోగులను భర్తీ చేయడం లేదు. ఒకే సంస్థలో సర్వీస్ రూల్స్ రెండు ఉన్నాయి. ఏపీఎస్‌ఈబీ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్), స్టాండింగ్ ఆర్డర్స్ వేరువేరుగా ఉన్నాయి. స్టాండింగ్ ఆర్డర్స్ బ్రిటీష్ పాలనలో ఉన్న నిబంధనలు ఉండడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. సమస్యలు తాళలేక ఉద్యోగులు స్టాండింగ్ ఆర్డర్స్ నుంచి ఏపీఎస్‌ఈబీలోకి కన్వర్షన్ చేసి బెన్‌ఫిట్స్ తమకు అందించాలని నిరసనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇటీవల రిలే దీక్షలు చేపట్టారు. ఫిబ్రవరి 20న విద్యుత్ సౌధను ముట్టడించేందుకు జేఏసీ నిర్ణయం తీసుకుంది. వీరు చేపట్టిన దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. విద్యుతు శాఖలో ఉన్న సంఘాలు తమకు మద్దతు పలకాలని కోరుతున్నారు.

ఏపీఎస్‌ఈబీలోకి కన్వర్షన్ చేయాలి

- దుర్గం విశ్వనాథ్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. మమ్మల్ని కన్వర్షన్ చేసి ఏపీఎస్‌ఈబీలో చేర్చాలి. మాకు రావాల్సిన బెన్‌ఫిట్స్ అందించాలి.

సరిపడా ఉద్యోగులను భర్తీ చేయాలి

- దండే దేవేందర్



జిల్లాలో ఉన్న సబ్ స్టేషన్ల వారీగా సరిపడా ఉద్యోగులను భర్తీ చేసి వెట్టిచాకిరీ నుంచి మాకు విముక్తి కల్పించాలి. అవసరాలను బట్టి సెలవులు మంజూరు చేయాలి.

ఎన్నోసార్లు నిరసన చేపట్టాం

- కొంకటి రవీందర్



మా సమస్యలు పరిష్కరించాలని ఉన్నతాధికారులకు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేశాం. ఎలాంటి స్పందన లేకపోవడం తో నిరసనలకు దిగాం. ఫిబ్రవరిలో విద్యుత్ సౌధను ముట్టడించేందుకు జేఏసీ నిర్ణయం తీసకుంది.

ఆలయ భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు


ఆలయ స్థలాన్ని పరిశీలిస్తున్న దేవాదాయశాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ

కరీంనగర్ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : దేవాదాయశాఖ పరిధిలోని భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలుంటాయని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ పేర్కొన్నారు. బుధవారం రాంపూర్‌లోని గిద్దెపెరుమాళ్ల ఆలయాన్ని ఆమె కార్యాలయ సిబ్బందితో కలసి తనిఖీ చేశారు. దేవాలయానికి చెందిన సర్వే నెంబరు 873 లోని 9 ఎకరాలు, సర్వే నెంబరు 410 లోని 9 ఎకరాల 39 గుంటలు కలిపి మొత్తం 18 ఎకరాల 39 గుంటల భూమిని ఆమె పరిశీలించారు. గతంలో సహాయ కమిషనర్ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించిన భూమి సర్వే నెంబరు 873 లోని 10 గుంటల స్థలంలో ఓ రేకుల షెడ్ (అక్రమ నిర్మాణం) గుర్తించామని తెలిపారు. ఈ షెడ్‌ను వారం లేదా 10 రోజుల్లో తొలగించుటకు, ఆక్రమణ దారులపై చట్టపర చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్వే నెంబరు 873లో దేవాలయ భూమి నుంచి ఓ డ్రైనేజీ కాలువను గుర్తించామని, ఈ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో కమిషనర్‌కు డ్రైనేజీ కాలువ మళ్లింపుకు గాను చర్యలు తీసుకోవాలని, డ్రైన్ నిర్మాణం చేపట్టి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న నివాస గృహాల వారికి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రెండు, మూడు రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు. కమిషనర్ వెంట కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌లు కొత్తకొండ శ్రీనివాస్, తేజ, మహేందర్, టి రాజమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలి

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వినతి

జగిత్యాలరూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని 437, 251 సర్వేనంబర్లలో గల ప్రభుత్వ భూములను కొంతమంది స్థానికేతరులు అక్రమ పట్టాలు పొంది అనుభవిస్తున్నారని, అక్రమ పట్టాలను రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరాఫరాలు, ఇరిగేషన్ శాఖమాత్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు.

నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని గ్రామానికి ఎలాంటి సంబంధంలేని వ్యక్తులు, భూమిపై ఎలాంటి హక్కులు లేకపోయినప్పటికీ రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ధరణిద్వారా పేర్లు మార్చుకొని పట్టాదారు పాసుపుస్తకాలు పొందడమేకాకుండా రైతుబంధు సైతం పొందుతు న్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఈ సర్వేనంబర్లలోని పట్టాలు పొందిన వివరాలు అందజేయాలని కోరడంతో పాటుగా, అక్రమంగా పట్టాలు పొందినవారి పాసుపుస్తకాలను రద్దు చేయాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చర్యలు తీసుకోకుంటే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని లేఖలో పేర్కొన్నారు.

మోరపల్లి కార్యదర్శి సస్పెన్షన్

- కారోబార్‌ను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

జగిత్యాలరూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి):జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం మోరపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్‌కు జగిత్యాల రూరల్ మండల ప్రత్యేకాధికారి నరేష్ నివేదిక అందజేశారు. ఈ మేరకు కారోబార్‌ను విధుల నుంచి తొలగిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

- యువతిని సఖి కేంద్రానికి తరలించిన పోలీసులు

ఎల్లారెడ్డిపేట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రక్షణ కల్పించాలంటూ ఓ ప్రేమజంట బుధవారం ఎల్లారెడ్డిపేట పోలీసులను ఆశ్రయించింది. ఇద్దరూ మేజర్లు కావడం వల్ల ఇరు కుటుంబాలకు పోలీసులు సమాచారం అందించి అవగాహన కల్పించారు. యువతి ఓసారి పెళ్లి ఇష్టమంటూనే మరోసారి తల్లిదండ్రుల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేయడంతో పోలీసులు ఆమెను సఖి కేంద్రానికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఎల్లారెడ్డిపేట మండలం కిష్టునాయక్ తండాలోని యువకుడు భానుప్రసాద్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. కామారెడ్డి జిల్లా భవానిపేట తండాలకు చెందిన యువతి పుష్ప హైదరాబాద్‌లో చదువుతోంది. ఇద్దరిదీ ఒకే సామాజిక వర్గం కావడం, వారి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. వివాహానికి వారి తల్లిదండ్రులు అంగీకరించకపోవడం వల్ల ఆలయంలో పెళ్లి చేసుకుని ఎల్లారెడ్డిపేట పోలీసులను ఆశ్రయించారు. తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ రమాకాంత్ ఇరు కుటుంబ సభ్యులతో పాటు ప్రేమ జంటకు అవగాహన కల్పించారు. యువతి పుష్ప తనకు పెళ్లి ఇష్టమని చెప్పడంతో పాటు తన తల్లిదండ్రుల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పడంతో యువతికి రక్షణ కల్పించేందుకు సఖి కేంద్రానికి తరలించారు. ఈ విషయంపై ఎస్‌ఐ రమాకాంత్‌ను వివరణ కోరగా యువతి పుష్ప, యువకుడు భానుప్రసాద్‌లు ప్రేమపెళ్లి చేసుకుని తమను ఆశ్రయించారని పేర్కొన్నారు. పెళ్లి విషయంలో సరైన నిర్ణయం తీసుకోవడంలో యువతి స్పష్టమైన సమాధానం చెప్పకపోవడం వల్ల ఆమెకు రక్షణ కల్పించేందుకు సఖి కేంద్రానికి తరలించామని వివరించారు.

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరికి 13నెలల జైలు

సిరిసిల్ల క్రైం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): వృద్ధురాలిని దారి చూపెట్టమని అడిగి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన కేసులో సిరిసిల్ల పట్టణం కేసీఆర్‌నగర్‌కు చెందిన మ్యాన శివ, కూరపాటి నరేష్‌లకు 13నెలల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఏ. ప్రవీణ్ బుధవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం.. ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన బొప్ప మల్లవ్వ తన ఇంటి ముందు కూర్చొని ఉండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు మ్యాన శివ, కూరపాటి నరేష్‌లు రామలక్ష్మణపల్లెకు వెళ్లే దారి అడుగుతూ ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు విచారణ అనంతరం అప్పటి ఎస్‌ఐ శేఖర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, కోర్టు మానిటరింగ్ ఎస్‌ఐ రవీందర్‌నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ ఏడుగురు సాక్షులను ప్రవేశపెట్టారు. పీపీ చెలుముల సందీప్ వాదిం చగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఇద్దరు నిందితులకు 13నెలల జైలు శిక్ష, 200 జరిమానా విధించారు.

కవులకు పురస్కారాలు ప్రదానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకర వేదిక సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాల్‌లో జరిగిన గిడుగు జాతీయ పురస్కారాలు, కవి సమ్మేళనంలో కరీంనగర్ చెందిన గంప ఉమాపతి (ఎందుకిలా? పుస్తకం), నగునూరి రాజన్న (కలల లోగిలి పుస్తకం) పురస్కారాలు అందుకున్నారు. రచయితలకు పలువురు అభినందనలు తెలిపారు.

హుజూరాబాద్‌కు బీసీల సైకిల్‌యాత్ర

హుజూరాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): బీసీల ఐక్యత హక్కుల సాధన కోసం తలపెట్టిన బీసీల సైకిల్‌యాత్ర బుధవారం రాత్రి హుజూరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జనాభాలో దాదాపు సగభాగమైన బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు.

టీఎస్‌పీఈ(1535) రీజినల్ కమిటీ ఎన్నిక


ఠాకూర్ చందర్‌సింగ్, ఎండీ జియా, సురేంద్రప్రసాద్

గణేశ్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ ప్రెసిడెంట్ ఎంఏ వజీర్, టీఎస్ ట్రాన్స్‌కో ప్రెసిడెంట్ కే. శ్రీనివాస్ రెడ్డి, జమీరుద్దీన్ సిద్దిఖీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 సర్వసభ్య సమావేశంలో రీజినల్ కమిటీని ఎన్నుకున్నారు. కరీంనగర్ రీజియన్ గౌరవ అధ్యక్షుడిగా జీ సురేంద్రప్రసాద్, రీజినల్ అధ్యక్షుడిగా ఠాకూర్‌చందర్‌సింగ్, రీజినల్ సెక్రటరీగా ఎండీ జియాని నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని జమీరుద్దీన్, ఇతర ఉద్యోగులు, సంఘం నాయకులు శుభా కాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు సహక రిం చిన ప్రతి ఒక్కరికీ నూతనంగా ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

రుద్రంగి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండల కేంద్రంలో నిండు గర్భిణిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించింది. రుద్రంగికి చెందిన సూర శృతి నెలలు నిండడంతో మంగళవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు వచ్చాయి. వెంటనే కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో 108లో వేములవాడ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో ఆ మెకు నొప్పులు ఎక్కువ య్యాయి. దీంతో 108 వాహనంలోనే ఈఎమ్‌టీ గణేష్, అంబులెన్స్ పైలట్ మహేష్‌లు పురుడు పోశారు.గర్భిణి సూర శృతి మగ శిశువుకు జన్మని చ్చింది. అనంత రం ఆసుపత్రికి తరలిం చారు.తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో వివేకానంద విద్యార్థి ప్రతిభ

గంగాధర, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో వివేకానంద పాఠశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ నెల 18 నుంచి 20 వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో 46వ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో కరీంనగర్ జట్టులో గంగాధర మండలానికి చెందిన సాయిచరణ్ పాల్గొన్నారు. జిల్లా జట్టు వరంగల్ జట్టుపై గెలుపొంది గోల్డ్‌మెడల్ సాధించింది.

రాష్ట్రస్థాయికి ఎంపిక

గన్నేరువరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పత్తి వైశాలి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఎలక్యూషన్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. విద్యార్థిని, గైడ్‌టీచర్ సుప్రియలను పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో రామయ్య అభినందించారు.

ప్రయాణికుల భద్రత కోసం 'అభయ' యాప్

- 800 ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో అనుసంధానం
- ఎస్పీ అఖిల్ మహాజన్



అభయ యాప్ పై టాక్సీ సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల భద్రత, సురక్షిత ప్రయాణం కోసమే అభయ యాప్‌ను అనుసంధానం చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఫేస్-2అభయ యాప్ పై ఆటో టాక్సీ సేఫ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేస్-2లో భాగంగా 800 ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో అనుసంధానం చేశామన్నారు. ప్రయాణికులకు సురక్షితంగా ప్రయాణిస్తున్నామనే నమ్మకం కలిగించాలన్నారు. ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పరిమితిలోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 4వేల వాహనాలకు అనుసంధానం చేశామన్నారు. అభయ యాప్‌తో వాహనాల డ్రైవర్‌లకు రూ.50 చెల్లింపుతో యాక్సిడెంటల్ డెత్‌కు రూ.లక్ష బీమా సౌకర్యం కల్పించామన్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణంతోపాటు వివిధ ప్రాంతాలకు వేలాది మంది ప్రయాణికులు వస్తారని, వారి రక్షణ దృష్ట్యా పైఆటో టాక్సీ సేఫ్‌ను తీసుకొచ్చామన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రయాణికులు ఏదైనా సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకు ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేయాలన్నారు. ఈ స్కాన్ ద్వారా వెంటనే డ్రైవర్ ఫొటో, వివరాలతో పాటుగా వాహనానికి సంబంధించిన వివరాలు వస్తాయన్నారు. ఆటో ఎక్కినప్పటి నుంచి దిగే వరకు కమాండ్ కంట్రోల్ రూం ద్వారా మానిటర్ చేస్తారన్నారు. సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని రక్షణ చర్యలు తీసుకుంటారన్నారు. ఆటోలో ఎక్కిన మహి ళలు ప్రాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్‌లు ఏదైనా నేరాలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్య క్రమాలకు పాల్పడినా సీసీ కెమెరాల ద్వారా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నపుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించినా, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినా యాప్ ద్వారా ఫిర్యాదు చేయ వచ్చన్నారు. ఆటో డ్రైవర్‌లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. అనంతరం ఆటో డ్రైవర్‌లకు క్యూఆర్ కోడ్ పత్రాలు, ప్రమాద బీమా పత్రాలు అందజే శారు. డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్‌ఐ రాజు, రమేశ్, అభయ యాప్ సృష్టికర్త అభిచరణ్ ఉన్నారు.

త్యాగరాజ స్వామి కీర్తనలు చరిత్రలో నిలిచిపోతాయి..



మృదంగం వాయిస్తున్న ఎల్లా వెంకటేశ్వర్‌రావు

● ఆకట్టుకున్న పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వర్‌రావు మృదంగ విన్యాసం

మృదంగ లయ విన్యాసకులు పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వర్ రావు చేసిన మృదంగ లయ విన్యాసం భక్తులను ఆకట్టుకుంది. త్యాగరాజ ఆరాధనోత్సవాలకు విచ్చేసిన ఆయనకు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి పూలమాల వేసి స్వాగతం పలికారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో హాజరైన కళాకారులు ఇచ్చిన కళా ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

● ఆరాధనోత్సవాల ముగింపులో ఈవో వినోద్‌రెడ్డి

వేములవాడ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): శ్రీత్యాగరాజ స్వామి రచించిన కీర్తనలు చరిత్రలో నిలిచిపోతా యని రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి అన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామివారి ఆలయంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు బుధవారం ముగి శాయి. ముందుగా ఉదయం శ్రీత్యాగరాజ స్వామి చిత్రపటా నికి పూలమాలలు వేసి అర్చకులు పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు కార్యక్రమానికి ఈవో వినోద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రాజన్న ఆలయంలో గత 72 సంవత్సరాలుగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. త్యాగరాజ స్వామి శ్రీరాముని భక్తితో రచించిన కీర్తనలు ఎంతో ప్రసిద్ధి చెందాయని, నేటి యువ కళాకారులు త్యాగరాజ స్వామి స్ఫూర్తితో తమ కళల్లో రాణించాలని సూచించారు. కాగా సాంస్కృతిక కార్యక్రమాల్లో కళ ప్రదర్శన చేసిన కళాకారులకు రాజన్న చిత్రపటాలను అందజేసి ఘనంగా సన్మానించారు.



హరికథ గానం చేస్తున్న కళాకారిణి



కళాకారులకు రాజన్న చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో వినోద్‌రెడ్డి



సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న భక్తులు

గణతంత్ర వేడుకలకు 'ఖని' అంగన్‌వాడీ టీచర్



స్వర్ణలత

కళ్యాణ్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు గోదావరిఖని నుంచి అంగన్‌వాడీ టీచర్ ఎన్ స్వర్ణలత ఎంపికయ్యారు. ఢిల్లీలో జరిగే ఈ వేడుకలకు తెలంగాణ నుంచి ఐదుగురు ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లను ఎంపిక చేయగా అందులో రామగుండం అర్బన్ ప్రాజెక్ట్ నుంచి స్వర్ణలత ఎంపికయ్యారు. స్వర్ణలత ఎంపికపై అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు హర్షం వ్యక్తం చేశారు.

నేషనల్ అడ్లోసెంట్ హెల్త్ అకాడమీ చైర్మన్‌గా హిమబిందు

కళ్యాణ్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నేషనల్ అడ్లోసెంట్ హెల్త్ అకాడమీ చైర్మన్‌గా సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) ప్రిన్సిపాల్ హిమబిందును ఎన్నుకున్నారు. ఈ నెల 8 నుంచి 12వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన 62వ నేషనల్ కాన్ఫరెన్స్ ది ఇండియన్ అకాడమిక్ ఆఫ్ పిడియాట్రిక్ సెమినార్‌లో హిమబిందును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. దేశవ్యాప్తంగా 48వేల మంది ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఆరు అంశాలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ప్రతీ నెల యువ కేంద్రం ద్వారా డిజిటల్ వెల్‌నెస్, రోడ్ సేఫ్టీ వెల్‌నెస్, హ్యూమనాలెడ్జ్, సెక్సువల్ వెల్‌నెస్ వంటి సబ్జెక్టులపై యువతకు అవగాహన కల్పించనున్నారు. భవిష్యత్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చిన్నపిల్లలకు బూస్టర్ డోస్‌ల వంటి వాటిపై అవగాహన కల్పించనున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన హిమబిందును హెచ్‌వోడీలు, ప్రొఫెసర్లు, వైద్య సిబ్బంది అభినందించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు

మోడల్‌స్కూల్ విద్యార్థిని ఎంపిక

జగిత్యాలరూరల్, జనవరి 22 (ఆంధ్ర జ్యోతి): జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి మోడల్‌స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని శాన్వి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ వినీతత్ తెలిపారు. ఈనెల 11, 13 తేదీల్లో వరంగల్ లో ని కేసముద్రంలో నిర్వహించిన మోడ్రన్ కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపి కైంది. ఈసందర్భంగా విద్యార్థినిని ప్రిన్సి పాల్ సరితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, పీడి వినీత్, అజీమ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రేపు ఆర్టీసీ డ్రైవర్ల దినోత్సవం



భగత్‌నగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానానికి చేర్చడంలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకం. రాత్రి, పగలు, ఎండావానా, చలి వంటి పరిస్థితులను తట్టుకొని బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి భోజనం, విశ్రాంతికి దూరమైనా గంటల తరబడి డ్రైవింగ్ చేస్తున్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ప్రయణికుల క్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. జీవనోపాధికి డ్రైవర్ ఉద్యోగాన్ని ఎంచుకున్నా దినదిన గండంగా రోజులు వెళ్లదీస్తున్నారు. జనవరి 24న ఆర్టీసీ డ్రైవర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా 11 ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. కరీంనగర్-1, కరీంనగర్-2, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, సిరిసిల్ల, వేములవాడ, మంథని, గోదావరిఖని, హుజూరాబాద్, హుస్నాబాద్ డిపోల్లో 1,060 మంది డ్రైవర్లుగా పని చేస్తున్నారు. వీరు ప్రతిరోజు 4.5 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సు డ్రైవర్లపై ఒత్తిడి మరింత పెరిగింది.

● నియామకాలు లేకపోవడంతో ఉన్నవారిపై పనిభారం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 11 సంవ త్సరాలుగా డ్రైవర్ల నియామకాలు చేపట్టలేదు. వేల మంది డ్రైవర్లు ఉద్యోగ విరమణ, మెడికల్ అన్‌ఫిట్ పొందుతున్నారు. నియామకాలు లేకపోవడంతో ఉన్న డ్రైవర్లతోనే డబుల్ డ్యూటీలు చేయిస్తున్నారు. దీంతో డ్రైవర్లకు సరైన విశ్రాంతి ఉండడం లేదు. రిటైర్ అయిన డ్రైవర్లకు పెన్షన్ తక్కువ మొత్తంలో వస్తుంది. దీంతో చాలా మంది డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు.

● ప్రభుత్వాలు ఆదుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్లను ఆదుకునే వి ధంగా పథకాలు రూపొందించాలని ఆర్టీసీ డ్రైవర్లు కోరుతున్నారు. డ్రైవర్లకు ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేయాలంటున్నారు. రాష్ట్రంలో సంవ త్సరానికి పది లక్షల కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. వాహనాలు పెరుగుతున్నంత వేగంగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేపట్టడం లేదు. రాష్ట్రంలో వాహనాల సంఖ్యకనుగుణంగా రోడ్లను విస్తరిస్తే డ్రైవర్లపై ఒత్తిడి తగ్గుతుంది.

ట్రాఫిక్ సమస్య పెరిగింది..

- ఆర్.రమేష్, డ్రైవర్, గోదావరిఖని



చిన్న వాహనదారులకు డ్రైవింగ్‌పై అవగాహన లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. విధి నిర్వహణలో నాలుగైదు సంవత్సరాలుగా రోడ్లపై డ్రైవింగ్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. టూ వీలర్, ఫోర్ వీలర్స్ సిటీలో ఆటోలతో ఆర్టీసీ బస్సులతోపాటు భారీ వాహనాల డ్రైవర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

బాధ్యతాయుతంగా డ్రైవింగ్

- హలీమ్, ఆర్టీసీ డ్రైవర్ కరీంనగర్



ఎంతో మంది ప్రాణాలు డ్రైవర్ల చేతుల్లో ఉంటాయి. అందుకని బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేస్తాం. ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉంటాం. ప్రయాణికులకు క్షేమంగా గమ్యస్థానానికి చేరుస్తాం. ఒత్తిడి ఉన్నా ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తున్నాం. ట్రాఫిక్ పెరిగిపోవడంతో రోడ్లపై కొంత మేర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

పిజియోథెరఫీ కోర్సుల పరీక్ష ఫీజు షెడ్యూల్

గణేశ్‌నగర్,జనవరి22(ఆంధ్రజ్యోతి): శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ విభాగంలో బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సులలో మొదటి, మూడవ, సెమిస్టర్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగప్రసాద్ బుధవారం ప్రకటించారు. పరీక్షలు ఫిబ్రవరి 2025లో ఉంటాయని, అపరాధ రుసుము లేకుండా 30 జనవరి 2025లో ఫీజు చెల్లించాలని సూచించారు. 300 రూపా యల అపరాధ రుసుముతో 3 ఫిబ్రవరి 2025 వరకు ఆన్‌లైన్ చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లోగానీ, ఆయా కళాశాలల్లోగానీ సంప్రదించాలని సూచించారు.

కలికోట సూరమ్మ చెరువును సందర్శించిన మంత్రులు



సూరమ్మ చెరువు కట్టను పరిశిలిస్తున్న మంత్రులు ఉత్తమ్ కూమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, కథలాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి, కథలాపూర్ మండల మండలాల సరిహద్దులోని కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులను బుధవారం రాష్ట నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల సంబంధించిన ఫొటో గ్యాలరీలను, ప్రాజెక్టు డిజైన్‌ను మంత్రులు పరిశీలించడంతో పాటు ప్రాజెక్టు కట్టను పరిశీలించారు. కుడి, ఎడమ కాలువల్లో భూములు కోల్పోతున్న రైతుల వివరాలు సేకరించి గ్రామ సభలు నిర్వహించామని అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత మంత్రులకు చెప్పారు. భూసేకరణ కోసం అదనంగా నిధులు కావాల్సి ఉంటుందని మంత్రుల దృష్టికి తెచ్చారు. అవసరమైన మేర నిధులు విడుదల చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు మెడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కూమార్ ఝా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఆధనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, మార్కెట్ కమిటి చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తూం జలపతి, సామ మోహన్‌రెడ్డి, గండి నారాయణ, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, పల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



సూరమ్మ రిజర్వాయర్ గురించి మంత్రులకు వివరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కేజ్‌వీల్స్‌తో రహదారులు ధ్వంసం

● పట్టించుకోని అధికారులు

బీర్‌పూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు రహదారులపై కేజ్‌వీల్స్ నడవడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. వరి నాట్ల సీజన్ వచ్చిందంటే చాలు ఏ ప్రధాన రహదారి చూసినా కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు ధ్వంసం చేసిన రోడ్లే దర్శనం ఇస్తున్నాయి. జగిత్యాల నుంచి కమ్మునూర్ వెళ్లే ప్రధాన రహదారి, ధర్మపురి నుంచి కమ్మునూర్ వెళ్లే రహదారి దెబ్బ తింది. అయినప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కేజ్‌వీల్స్ ప్రధాన రహదారుపై నడిపిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



జగిత్యాలకు వెళ్లే ప్రధాన రహదారిపై కేజ్‌విల్‌తో వెళ్తున్న ట్రాక్టర్

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

పెద్దపల్లిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుతం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. 'వేయి గొంతులు.. లక్ష డప్పులు' కార్యక్రమ సన్నాహక సమావేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల అలుపెరుగని పోరాటంతో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నా మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి కుటుంబం వ్యతిరేకిస్తోందన్నారు. ముగ్గురు కుటుంబసభ్యులు చట్టసభల్లో కొనసాగుతూ వ్యాపార సంస్థలు, మీడియా సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వాన్ని శాసిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్గీకరణను అడ్డుకుంటే వారి పదవులు ఉండవని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే 58 కులాలకు మేలు జరుగుతుందన్నారు. వర్గీకరణను అడ్డుకుంటే మాదిగలే ఎక్కువ నష్టపోతారన్నారు. ఈక్రమంలో జరిగే పరిణామాలకు సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల నిరసన కార్యాక్రమానికి ప్రతీఇంటి నుంచి ఒక్క డప్పు తరలిరావాలని పిలుపునిచ్చారు. డప్పు చప్పుళ్ల రాష్ట్ర ప్రభుత్వానికి వినబడేలా ఉండాలని సూచించారు. అవసరమైతే ఇంటింటికీ చందాలు వేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కాసిపేట లింగయ్య, బొడిగె శోభ, ఈర్ల స్వరూప తాండ్ర సదానందం, వాసు, మామిడిపెల్లి బాపయ్య, శ్యాం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

జేఈఈ మెయిన్స్ ప్రారంభం

తిమ్మాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ఎన్‌ఐటి, ఐఐటీల్లో 2025-0-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఈ, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్స్ తొలివిడత ఆన్‌లైన్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలోని ఐయాన్ డిజిటల్ జోన్, శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్, కరీంనగర్‌లోని వాణినికేతన్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో కలిపి మొదటి సెషన్‌లో 1,075 మంది అభ్యర్థులకు 1,048 మంది హాజరు కాగా 27 మంది గైర్హాజరు అయ్యారు. రెండవ సెషన్‌లో 1,050 మందికి 1,019 మంది హాజరు కాగా 31 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు రెండవ సెషన్‌లో పరీక్షలు నిర్వహించారు. నిమిషం ఆలస్య నిబంధనలతో పలువురు విద్యార్థులు వెనుదిరిగారు. జనవరి 22, 23, 24, 28, 29 తేదీలలో పేపర్ 1, జనవరి 30న బీఆర్క్‌బి ప్లానింగ్ సీట్ల కొరకు పేపర్ 2 పరీక్ష జరగనున్నట్లు ఎన్‌టీఏ సిటీ కోఆర్డినేటర్ టి.లలిత కుమారి తెలిపారు.



తిమ్మాపూర్‌లోని పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

ఆన్‌లైన్‌లో వేములవాడ రాజన్న సేవలు



వేములవాడ కల్చరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి సేవలను భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. రాజన్న ఆలయంలో నిర్వహించే నిత్యపూజలు, వసతిగదులతో పాటుగా బద్దిపోచమ్మ, భీమేశ్వర ఆలయాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, పూజల వివరాలను ఆలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. దేవాలయాల్లో జరిగే పూజలతో పాటు వసతి గదుల టికెట్లను వెబ్‌సైట్‌లో ఈ-టికెటింగ్ పద్ధతిలో భక్తులు పొందవచ్చని, మీసేవా కేంద్రాల్లోనూ ఈ-టికెట్లు తీసుకోవచ్చని పేర్కొన్నారు.

ఒక మొక్క.. వంద కంకులు

సుల్తానాబాద్, జనవరి 22: (ఆంధ్రజ్యోతి): మామూలుగా మొక్కజొన్న మొక్కకు రెండు కానీ లేదా మూడు కంకులు కాయడం మామూలు విషయం. ఎక్కువగా రెండు కంకులు మాత్రమే చూస్తుంటాం.. కానీ సుల్తానాబాద్ మండలంలోని కనుకుల మారుతీనగర్ చెందిన నరేష్ అనే రైతు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలో ఒకే మొక్కకు ఏకంగా వంద కంకులు పండాయి. నూనె నరేష్ అనే రైతు రెండున్నర ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేశాడు. అంతర పంటగా మొక్కజొన్న వేశారు. మొక్కజొన్న చేనులో ఓ మొక్కకు ఏకంగా వంద కంకులు కాశాయి. దీంతో పలువురు రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక




గోదావరిఖని వార్డు సభలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష, ఓదెల మండలంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న తహసీల్దార్ యాకయ్య



ధర్మారం మండలంలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

కోల్‌సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా పాలనలో, మీసేవా ద్వారా స్వీకరించిన దరఖాస్తు లు, సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డుల అర్హుల జాబితాను రూపొందించామని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. జాబితాలో పేర్లు రాని అర్హులైన వారికి కూడా దరఖాస్తు చేసుకుంటే ఈ పథకాలు వర్తింపచేస్తామని తెలిపారు. బుధవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 38వ డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో జరిగిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ డివిజన్‌లో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అర్హత ఉండి జాబితాలో పేర్లు లేకుంటే నగరపాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనర్హుల పేర్లు ఉంటే కూడా సూచించాలని, వాటిని తొలగిస్తామన్నారు. కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ జాబితాలో పేర్లు వచ్చిన వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవద్దన్నారు. బుధవారం 3, 4, 8, 9, 13, 18, 19, 23, 24, 28, 29, 33, 34, 38, 39, 43, 44, 48, 49 డివిజన్లలో వార్డు సభలు నిర్వహించారు. స్థానిక 48, 8వ డివిజన్‌లలో జరిగిన సభల్లో కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కుమారస్వామి, కార్పొరేటర్లు పొన్నం విద్య, దాతు శ్రీనివాస్, జంగంపల్లి సరోజన, ఈఈ రామన్, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలం పరిధిలోని బామ్లనాయక్ తండా, జీడినగర్, జయ్యారం, కన్నాల, ముంజంపల్లి, పాలకుర్తి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పాలకుర్తి గ్రామసభలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, తహసీల్దార్ ముద్దమళ్ల జ్యోతి, కన్నాలలో ఎంపీడీవో అల్లం పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ కాలనీ పరిధిలోని 18,19 డివిజన్‌లలో వార్డు సభలు జరిగాయి. అల్లూరు ప్రాథమిక పాఠశాల సమీపంలో, న్యూమారేడుపాక ఎస్సీ కాలనీ వినా యక మండపం వద్ద జరిగిన సభల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కార్పొరేటర్లు బాదె అంజలీదేవి, తాళ్ళ అమృత మ్మ, ఆర్వో ఆంజనేయులు, వార్డు ఆఫీసర్లు పుష్పలత, ఆర్ఐ సంపత్, జూనియర్ అసిస్టెంట్ రజిత, బిల్ కలెక్టర్ భవాని ప్రసాద్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహించిన గ్రామసభలో కొత్త రేషన్ కార్డుల ఎంపిక జాబితాలో ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు ఉండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేసారు. దీంతో అధికారులను గ్రామస్థులు ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. గ్రామ ప్రత్యేకాధికారి విజేందర్‌ను వివరణ కోరగా గ్రామంలో కొత్తరేషన్ కార్డుల కోసం 46 దరఖాస్తులు వచ్చాయని, అందులో ముగ్గురికి కార్డులు ఉండగా, 11 మంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లు తెలిపారు. గ్రామస్థుల నిర్ణయం మేరకు 14 మందిని అనర్హులుగా గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడు వార్డుల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని సుద్దాల, తొగర్రాయి, భూపతిపూర్, చిన్నబొంకూరు, మంచరామి, ఐతరాజుపల్లి, చిన్నకల్వల, గర్రెపల్లి, పూసాల, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పాల్గొన్నారు.

ఓదెల: ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని మండలంలోని లంబాడ తండా వాసులు అధికారులకు మొరపెట్టుకున్నారు. బుధవారం అబ్బిడిపల్లి, లంబాడ తండా, జీలకుంట, హరిపురం, పిట్టల ఎల్లయ్యపల్లి, గూడెం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాకయ్య, ఎంపీడీవో తిరుపతి, ఏఈఓలు, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

మంథని: మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు గ్రామ సభను స్థానిక శ్రీపాదకాలనీలోని ప్రాథమిక పాఠశాల అవరణలో, 2, 3 వార్డు సభలను తహసీల్దార్ కార్యాలయ అవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేష్‌రెడ్డి, కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సిరిపురం గిరి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి, పాపారావు, వీకే రవి, ప్రజలు పాల్గొన్నారు.

మంథనిరూరల్: మండలంలోని ఖాన్‌సాయిపేట, బిట్టుపల్లి, గుమ్మునూరు, గాజులపల్లి, కన్నాల, భట్టుపల్లి, గద్దలపల్లి, బెస్తపల్లి, దుబ్బపల్లి, వెంకటాపూర్‌లో గ్రామసభలు నిర్వహించారు. మండలంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 453, ఇందిరమ్మ ఇళ్లకు 562, రేషన్‌కార్డులకు 426, రైతు భరోసాకు 27 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఏవో ఆదిరెడ్డి, ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని దర్యాపూర్, ఓడేడు, సీతంపేట, లక్కారం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. నాలుగు గ్రామపంచాయతీల పరిధిలో రేషన్‌కార్డుల కోసం 195, ఇందిరమ్మ ఇళ్ల కోసం 155, నూతన ఇళ్ల కోసం 195, రైతు భరోసా కోసం 18 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, గొల్లపల్లి, రొంపికుంటలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలో ఎంపిక జాబితాలో అర్హులమైన తమపేర్లను రాలేదని కొందరు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తహసీల్దార్ వాసంతి, ఎంపీడీవో జి లలిత, ఎస్ఐ కొట్టే ప్రసాద్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఎంపీవో కాట భాస్కర్, ఆర్ఐ స్రవంతి, ఏపీవో లావణ్య, ఐకేపీ ఏపీఎం శైలజ పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలంలో నిర్వహించిన గ్రామ సభలు మండల వ్యాప్తంగా గందరగోళంగా మారాయి. జాబితాల్లో అనర్హుల పేర్లు రావడం,అర్హులను విస్మరించడంపై పలు గ్రామాల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెప్పడంతో గ్రామస్థులు దరఖాస్తు ఫారాలను పూరించి అందించారు.

జూలపల్లి: మండలంలోని వడుకాపూర్, బాల్‌రాజ్‌పల్లి, కీచులాటపల్లి, కుమ్మరికుంట, వెంకట్రావుపల్లిలో గ్రామ సభ నిర్వహించారు.

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్, రాములపల్లి, ర్యాకల్‌దేవ్‌పల్లి, శివపల్లిలో గ్రామసభలు నిర్వహించారు.

● లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

ధర్మారం: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. బుదవారం ఆయన ధర్మారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందవద్దని అర్హులను మరో జాబితాలో ఎంపికచేస్తామని తెలిపారు. సభలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో జాబితాలో పేర్లు లేని వారు అడిషనల్ కలెక్టర్ వేణు ఎదుటే తీవ్ర ఆగ్రహానికి లోనైయ్యారు. పేదలను వదిలి ఇళ్లు ఉన్నవారికి, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి ఇళ్లు ఇచ్చారని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. చివరకు ఎస్ఐ లక్ష్మణ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సర్ది చెప్పడంతో ప్రజలు శాంతించారు. అలాగే మండలంలోని లంబాడితండా (కె), బంజేరుపల్లి, చామనపల్లి, ఖిలావనపర్తి, బొట్లవనపర్తి, గోపాల్‌రావుపేట, రచ్చపల్లిలో గ్రామ సభలు నిర్వహించారు.

రామగిరి: మండలంలోని ఆదివారంపేట్, లద్నాపూర్, కల్వచర్లలో గ్రామసభలు నిర్వహించారు. లద్నాపూర్, ఆదివారంపేట్ గ్రామాల్లో ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహల అర్హులకు జాబితాలో అనర్హులు పేర్లే ఎక్కువగా ఉన్నాయంటూ ప్రజలు విమర్శించారు. కల్వచర్లలో గ్రామసభ ప్రశాంతంగా సాగింది. కొందరు మహిళలు తమకు ఇందిరమ్మ ఇళ్లను ఇప్పించాలని అదికారులను వేడుకున్నారు. రేషన్‌కార్డుల కోసం 455, ఇందిరమ్మ గృహలు 379, రైతు భరోసా పథకం కోసం ఐదు, రైతు ఆత్మీయ భరోసా కోసం 139 మంది దరఖాస్తులు చేసుకున్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణు

పాతవి పెంచరు... కొత్తవి ఇవ్వరు

(5వ పేజీ తరువాయి)

ఈనెల 26వ తేదీ నుంచి ఇందిర ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే. ఆ మేరకు దరఖాస్తుల స్వీకరించిన ప్రభుత్వం సర్వేలు కూడా చేయించింది. అర్హుల జాబితాలపై అభ్యంతరం స్వీకరించి ఈనెల21 తేదీ నుంచి గ్రామసభలను నిర్వహిస్తున్నారు. ఈ సభలకు వస్తున్న జనం కొత్త పింఛన్ల మంజూరు ఎప్పుడు చేస్తారు, ఉన్న పింఛన్లు ఎప్పుడు పెంచుతారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమల్లోకి తీసుకురావాలని అర్హులైన వారితో పాటు పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): టీఎస్ జెన్‌కో, సెంట్రల్ ఆఫీస్‌ల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లను(ఔట్ సోర్సింగ్) రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకు నిర్వహించనున్న నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని బుధవారం ఎన్టీపీసీ సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.బిక్షపతి, ఏరియా కమిటీ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు చంద్రమౌళి, నాగరాజు, ప్రసాద్, నర్సయ్య, తదితులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడడం అందరి బాధ్యత

జ్యోతినగర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి కాపాడడం సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల జిల్లా ఆయుర్వేద ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్ పద్మజ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రకృతి పరిరక్షణ అవగాహనా కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్రకృతినే ఆధారమన్నారు. మనిషికి అవసరమైన ప్రతి వనరును ప్రకృతి మనకు ప్రసాదించిందని, దానిని పరిరక్షించాలని కోరారు. ప్రకృతి నుంచి లభించే మొక్కలనే ముడివనరుగా ఆయుర్వేద వైద్యం లభిస్తుందన్నారు. దేశ రక్షణకు పనిచేసే జవానులు ప్రకృతి చికిత్స వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసే విధానాన్ని సీఐఎస్ఎఫ్ జవానులకు వివరించారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ ముకేష్ కుమార్, డాక్టర్ నీరజ, సీఐఎస్ఎఫ్ అధికారులు, జవానులు పాల్గొన్నారు.

పోషకాహారం అందజేత

కోల్‌సిటీటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఇందిరానగర్‌కు చెందిన ఎనిమిది నెలల నిరుపేద గర్భిణీ లాస్యకు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాత ఎస్ కిరణ్ సహకారంతో పోషకాహారాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లేర్ల రమేష్, ఎలిగేటి సాయిప్రకాష్, సూరజ్ పాల్గొన్నారు.

ప్రజాపాలన సభలు కాదు...ఉత్తుత్తి గ్రామసభలు

ముత్తారం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన సభల పేరుతో ఉత్తుత్తి గ్రామసభలను నిర్వహిస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓడేడులో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి అప్లికేషన్లలో అర్హులైనవారివి కూడా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారివి అంటూ తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కరాటే బెల్టు టెస్టులో ప్రతిభ

మంథని, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని తెనుగుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆలిండియా కరాటే పోటీల్లో బెల్టు టెస్టులో ప్రతిభ కనబరిచారని ఉపాధ్యాయులు బౌతు కిషోర్, లోకే రాజ్ పవన్ బుధవారం తెలిపారు. కోచ్ శివాని ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్న తమ పాఠశాల విద్యార్థులు పోటీలో ప్రతిభ చాటి వివిధ కలర్స్ విభాగాల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మాతా శిశు ఆరోగ్య కేంద్రం తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

పెద్దపల్లిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్నకుమారి సందర్శించారు. హెల్ప్‌డెస్క్, రికార్డులను పరిశీలిం చారు. జిల్లా టీవీవీపీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్‌తో సమన్వయం చేసుకొని వివిధ ప్రసూతి విభాగాలను, ఇంజెక్షన్ గది, డెంటల్, ఇతర స్పెషాలిటీ విభాగాలను పరిశీలించారు. గర్భిణీలకు ప్రభుత్వ ప్రసూతి సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ సిబ్బంది ఉదయం 9 గంటలకే విధులకు హాజరు కావాలని, గర్భిణీలు 102 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రసూతి, డెంటల్ సేవలు, ఇతర స్పెషాలిటీ సేవలు పెరిగియ న్నారు. గర్భిణీలకు సిబ్బంది వారివారి విధి విధానాలను పాటిస్తూ సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసూతి చేయించుకునేలా ప్రోత్సహించాలని, సురక్షిత కాన్పు చేసేందుకు ప్రత్యేక శిక్షణపొందిన డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే టీబీ వ్యాధి నిర్మూలన..

కాల్వశ్రీరాంపూర్ ప్రాథమిక దశలో టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో టీబీ వ్యాధి నిర్మూలనలో భాగంగా నిక్షయ్ శివర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి ప్రసన్న హాజరై మాట్లాడారు. ఎవరికైన తరచూ జ్వరం, దగ్గు, ఆయాసం తదితర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తెమడ పరీక్షలు చేయించుకోవా లని సూచించారు. టీబీ వ్యాధి అయితే ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా టీబీ నిర్మూలన మందులు అందజేస్తామని తెలిపారు. టీబీ వ్యాధి వచ్చినవారికి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో మందులు ఉన్నాయన్నారు. గతంలో టీబీ వచ్చిన వారు మందులు వాడడం వలన పూర్తిగా రోగం నయమైందన్నారు. ఈవ్యాధి వస్తే ఎలాంటి భయాందోళనకు గురికాకుండా మందులు వాడాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో హెఈవో శ్రీనివాస్, పీహెచ్ఎన్ భ్యాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ నీరజ, టీబీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం సరిత, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో- బేటీ పడావో వారోత్సవాలు ప్రారంభం



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

పెద్దపల్లి కల్చరల్, జనవిరి 22 (ఆంధ్రజ్యోతి): బేటి బచావో- బేటి పడావో స్కీం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళా సాధికారత కేంద్ర బృందం ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ కార్యక్రమా లు చేపట్టనున్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆడపిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి వేణుగోపాల్, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ, ఫైనాన్షి యల్ లిటరసీ ఎస్ సంధ్య, ఆసుపత్రి డాక్టర్లు సూపరిటెండెంట్, లయన్స్‌క్లబ్ మెం బర్లు డీసీపీవో కమలాకర్, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి, సఖి సీఏ స్వప్న, పోషణభి యాన్ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

కమాన్‌పూర్: రాష్ట్రప్రభుత్వం అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందిం చాలని బీఆర్ఎస్ నాయకులు సూచిం చారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్ ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్ విడుదల చేశారు. మహాసభలు జనవరి 25నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ మంద రాజేందర్, మహేష్ పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్: ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో బడి బయటి పిల్లల సర్వే జరుగుతుండగా రాఘవాపూర్ ఇటుక బట్టీలను డీఈవో మాధవి బుధవారం సందర్శించారు. ఇటుకబట్టిలో పనిచేసే కార్మికుల పిల్లలను 90 మందిని రాఘవపూర్ కాంప్లెక్స్ సీఆర్‌పీ శ్రీలత గుర్తించారు. వీరికి వర్క్ సైడ్ స్కూల్లో కావాల్సిన ఏర్పాట్లు చేయాలని డీఈవో సూచించారు.

ఓదెల: దూరదృష్టతో సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుంచే లక్ష్యసాధన వైపు ప్రయాణం మొదలు పెట్టాలని కోచింగ్ ఫౌండర్ పసుల భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని కనగర్తి దాసరి పద్మహన్మయ్య పాఠశాలలో బుధవారం మోటివేషనల్ తరగతులను నిర్వహించారు.

పాలకుర్తి: మండలం పరిధిలోని గుంటూరుపల్లిలోని హిందూ శ్మశాన వాటిక స్థలాన్ని అందరికి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ మాల సంఘం నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

పెద్దపల్లికి తరలిన మాదిగ సంఘాల నాయకులు



పెద్దపల్లికి తరలివెళుతున్న మాదిగ సంఘాల నాయకులు

మార్కండేయకాలనీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వేల గొంతులు, లక్ష డప్పుల దండోర ప్రదర్శనను విజయవంతం చేయాలంటూ బుధవారం పెద్దపల్లిలో నిర్వహించిన మందకృష్ణ మాదిగ సభకు గోదావరిఖని నుంచి పెద్ద ఎత్తున మాదిగ సంఘాల నాయకులు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటగిరి పాపయ్య, వడ్డేపల్లి శంకర్, పాముకుంట్ల భాస్కర్, జనగామ సరోజన, కవ్వంపల్లి స్వామి, బొంకూరి మధు, యాకయ్య, పల్లె బాపు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రొంపికుంట పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు

కమాన్‌పూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఎంపీపీఎస్ రొంపికుంట పాఠశాలలో ఆటలపోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఆటల పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేగోళం సత్యనారాయణ మాట్లాడుతూ తాము చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగడంతోపాటు క్రీడా స్ఫూర్తి, సోదరభావం, గెలుపు ఓటములన్నింటిని సమంగా భావించడం వంటి భావనలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున ప్రత్యేక బహుమతులు అందిస్తామన్నారు. విద్యార్థులకు పోటీలను ఉపాధ్యాయులు నవత, సంతోష్, వనిత అద్భుతంగా నిర్వహించారని తెలిపారు.



విద్యార్థులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు



ఆకట్టుకున్న బొమ్మల కొలువు



ఎడ్లబండి నడుపుతున్న సీఎండీ సతీమణి, క్లబ్ సభ్యులు

గోదావరిఖని, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆర్‌జీ-1 ఏరియా సింగరేణి లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు క్లబ్‌లో బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ బలరాంనాయక్ సతీమణి శారదాబలరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొమ్మల కొలువు మన సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు అని, ఈ బొమ్మల కొలువు ఎంతో రమణీయంగా ఉంటుందని చెప్పారు. గణపతి పూజ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుటీరం, పల్లెటూరి వాతావరణం, మంచె, సంక్రాంతి సంబరాలు, సమ్మక్క-సారలమ్మ సాంస్కృతితో పాటు వివిధ రకాల పనిముట్లు, పురాతన పనిముట్లు, ప్రత్యేక ఆకర్షణగా అర్ధనారీశ్వరుడితో బొమ్మల కొలువు నిర్వహించారు. కార్యక్రమంలో చింతల లక్ష్మి, వనజ, అలివేణి, లక్ష్మి, లలిత, విజయ, వాణి, లేడీస్ క్లబ్ సభ్యులు చిలుక లక్ష్మి, కవిత, తార, విజయ, వాణి పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న క్లబ్ సభ్యులు